# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంథ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 07

సంచిక : 8

**నేపథ్యం:**

**చూచి నేర్చుకో**

వైశాఖ పౌర్ణమి

23 మే 2024

**పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం**

శ్రీ సార్ ఈ సత్సంగం లో సద్గురు సేవా విధానం చెబుతూ భరద్వాజ మాష్టారు, వెంకయ్య స్వామి, సాయి బాబా దేనిని మెచ్చుకుంటారో, వారిని వారి సేవకులను చూసి ఏమి నేర్చు కోవలో వివరిస్తారు.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తస్వామి

గురుమూర్తిం స్మరేన్నిత్యం | గురోర్నామ సదాజపేత్ |
గురోరాజ్ఞాం ప్రకుర్వీత | గురోరన్య న్నభావయేత్ ||
తా|| ఎల్లప్పుడును సద్గురు స్వరూపమునే స్మరించవలయును. ఆ సద్గురు నామమునే జపించవలయును. సద్గురు ఆజ్ఞ ప్రకారమే చేయవలెను. ఇతరమగు దానిని తలంచనే తలచ వలదు.

## విషయ సూచిక



| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 25 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 25 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్  లెటర్లు | 11,17 |
| 5 | సార్ సత్సంగం | 27 |
| 6 | మహాత్ముల వాక్యాలు | 31 |


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి





సద్గురు శ్రీ  సుబ్బరామయ్య మహారాజ్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం

### చూచి నేర్చుకో : శ్రీ సుబ్బరామయ్య సార్ ఆచరణ - బోధ

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానము, శ్రీ భరద్వాజ మాష్టారితో పరిచయము, సాంగత్యము, సేవ, శ్రీ వెంకయ్య స్వామి వారిని ఆశ్రయించి కఠోర నియమ పాలనతో సేవించిన విధానము **"పరోపకారార్థం ఇదం శరీరం"** అనే పుస్తకంలో చూడవచ్చు. శ్రీ సార్ ఎందరికో దివ్యానుభవాలు ప్రసాదించి వారిని ధర్మమార్గంలోను, స్వామికి చేరువయ్యే రీతి నడిపిన అనుభవాల సమాహారము **"శ్రీ సుబ్బరామయ్యసార్ తో భక్తుల అనుభవాలు"** అనే పుస్తకంలో చూడవచ్చు.

ఈ సంచికలో శ్రీ సుబ్బరామయ్య సార్ దివ్య సాంగత్యములో సార్ ఆచరణను చూచి నేర్చుకోవలసిన కొన్ని ముఖ్య సన్నివేశాలను స్మరించుకొందాము.


శ్రీ వెంకయ్య స్వామి చెప్పిన పంచశీల సూత్రాలు శ్రీ సార్ ఆచరణలో నరనరాల్లో ఎలా ప్రతిబింబిస్తున్నాయో ఈ సంఘటనలు తెలుపుతాయి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

**ఉత్తమ - సంస్కారములు :**

శ్రీ సార్ కు జన్మ సంస్కారము గా వచ్చిన ఆభరణాలు **"ఋజు స్వభావము", "పట్టుదల", "మానవత్వము", "ధర్మాచరణ", "కృతజ్ఞత"**. వీనిని "గురుస్తుతి" పుస్తకంలోని సంఘటనలు బలపరుస్తాయి.

"పట్టుదల" కు ఒక ఉదాహరణ:  శ్రీ సార్ వాళ్ళ అన్నయ్యను చదువుకోమని శ్రీ సార్ వాళ్ళ ఊరు అయిన చెముడుగుంట నుండి నెల్లూరు పంపిస్తే, బీడీలు త్రాగటము నేర్చుకొని వచ్చారని, శ్రీ సార్ ను చదువుకొనుటకు పంపకుంటే వాళ్ళ టీచర్ సలహా మేరకు ఒకటిన్నర రోజు నిరాహార దీక్ష చేసి వాళ్ళ అమ్మని ఒప్పిస్తారు.

**ఈ దివ్య సంస్కారాలే శ్రీ సార్ ను భరద్వాజ మాష్టారి కి పరిచయం చేయటమే కాక వారిని అనుసరించి వారి విశేష కృపకు పాత్రులు అయ్యేలా చేసాయి** అన్న ఎరుకతో మన కుసంస్కారాలను గుర్తించి తొలగించుకుంటూ, మంచి సంస్కారాలను పెంపొందించుకునే మార్గంలో ముందుకు వెళ్దాము.

**సత్యం :**


- శ్రీ సార్ కు ఆయాసం ఎన్ని ప్రయత్నాలు చేసినా తగ్గనప్పుడు శ్రీ స్వామి సన్నిధికి "గొలగమూడి" వస్తే తగ్గిపోయి, మరల తమ ఊరికి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధుర్గాస్వామి

వెళ్లబోతుంటే ఆయాసం తిరగబడినప్పుడు “ప్రతి రాత్రికి గొలగమూడి వచ్చి నిద్ర చేస్తాను” అని చెప్పుకుంటారు. శ్రీ రాముని సత్య (పితృ) వాక్యపాలనము ఆచరణ లాగా శ్రీ సార్ ఈ కఠిన నియమము - నిర్ణయాన్ని ఆజన్మాంతము అనుసరించారు. 50 km దూరంలోని కలిచేడులో ఉద్యోగం చేసే శ్రీ సార్ రవాణా సదుపాయాలు సరిగ్గా లేని ఆ రోజులలో కొన్ని సంవత్సరాల పాటు “ప్రతి రాత్రికి గొలగమూడి వచ్చి నిద్ర చేయాలంటే” సామాన్య విషయమేమీ కాదు. ఈ ఆచరణకు ఎన్ని (శారీరిక, ఆర్థిక, లౌకిక) కష్ట - నష్టాలను, అవమానాలను ఓర్చారో శ్రీ సార్ చరిత్రలో చూడవచ్చు.


❖ విద్యానగర్ లో బాబా మందిర / శ్రీ మాష్టారి గృహ నిర్మాణానికి “శ్రీ సార్ కాయిక సేవ సమర్పించాలని ఉంది” అని చెప్పిన (ఇచ్చిన) మాట ఆచరణలో మాత్రమే శ్రీ సార్ రాత్రికి గొలగమూడి చేరే నియమం 3నెలలు సడలించారు. దాని పర్యవసానంగా వచ్చిన విపరీత ఆయాసమును సంతోషముగా అనుభవించి నియమ పాలన - సత్య వాక్ పాలన - గురు సేవలలో ఉండవలసిన నిష్ఠ తెలిపారు. జీవన పర్యంతము స్వప్రయోజనాలకు సడలని సత్య వాక్పాలనను శ్రీరామునిలా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఆచరిస్తూ, శ్రీ మాస్టారికి ఇచ్చిన మాట మరియు వారి సాంగత్యము లో సేవకు మాత్రమే (భక్త రక్షణకు నియమం సడలిన శ్రీ కృష్ణునిలా) సడలి దాని పర్యవసానం సంతోషంగా భరించారు.

❖ శ్రీ సార్ సహజముగా (casual గా) అన్న మాటను కూడా తప్పక పాటిస్తారు అని ఎన్నో సంఘటనలు తెలుపుతున్నాయి. ఉదాహరణకు సాయి ఆపరేషన్ కి అవసరమైతే రూ. 50,000 ఇస్తానని చెప్పి, సుమారు ఆరు నెలల తరువాత దర్గా స్వామి ఆపరేషన్ చేయించుకోమని చెబితే (గొలగమూడి కోనేరు దాటని శ్రీ సార్, నెల్లూరు పంజాబ్ నేషనల్ బ్యాంక్ లోని వారి ఎకౌంటు నుండి సాయి చేతే డ్రా చేయించి) సాయి అడుగకనే ఒకేసారి రూ. 50,000 ఇవ్వటం వారి సత్య సంధత కే కాక "అన్ని జీవుల్లో స్వామిని" చూచుట కు నిదర్శనం.


❖ శ్రీ సార్ సత్య పరిపాలన దైవిక స్థాయిలో కూడా ఉండేది. సాయి శివ ఉపనయనం తర్వాత లక్ష్మక్క గొలగమూడి వచ్చినప్పుడు శ్రీ సార్ తో శివ ఇప్పటి వరకు పాటించే స్వపాకం తినటం (ఈ function లో) తప్పి పోయాడు అని శ్రీ సార్ కు అందోళనగా చెబితే శ్రీ సార్ "వెంకయ్య స్వామి మనను పోనివ్వరు" అని స్వామి మాటగా, అభయం ఇచ్చారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

తర్వాత శివ బెంగళూరు వెళ్లి అక్కడ తన రూమ్ నుండి బంధువుల ఇంటికి వెళ్లి, అక్కడ మొహమాట పడి వారి ఇంట్లో తినబోయే ముందు సరిగ్గా శ్రీ సార్ ఇక్కడ గొలగమూడి లో "రామకృష్ణ ఫోన్ చేయి !" అని ఫోన్ చేయించి "ఏమి శివా! ఎక్కడ ఉన్నావు? అందరి సంస్కారాలు రావాలా?" అనే హెచ్చరికతో మార్పు చేసారు. సర్వవ్యాపి - నిత్యసత్యులు అయిన శ్రీ సార్ ఇచ్చిన మాట - అభయం తప్పక నెరవేరుస్తారని - "మనము ఆ కరుణామయుని సూచన అనుసరించే సంసిద్ధత కలిగి ఉండటమే" కావలసినది అని ఈ సంఘటన తెలుపుతుంది.

**ధర్మం :**


శ్రీ సార్ ఏదైనా తగాదాలు వచ్చినప్పుడు చివర చేసే యత్నముగా "మన ఇద్దరి చేయి కట్టి కాగే దీపపు కుంది నూనెలో ఉంచుదాము - ఎవరిది అధర్మము అయితే వారిది కాలుతుంది" అని ధర్మము, దైవముపై తన విశ్వాసం ప్రకటించటం ! ఈ ఆసిడ్ టెస్ట్ శ్రీ సార్ ధర్మ నిష్ఠ కు గీటురాయి. కలిచేడు ఇంటి స్థలం విషయంలో శ్రీ సార్ ప్రక్కవారు అన్యాయముగా తాగాదాకు వచ్చినప్పుడు చివరగా శ్రీ సార్ ఈ పరీక్ష అడగుదాము అని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నిర్ణయించు కుంటారు. కాని మరవడంతో అధర్మమైనా ప్రక్కవారి వాదనే నెగ్గింది అని చెప్పారు.

**సంపన్నత్వం :**

1. అభయం : ఒకరోజు ఒక పెద్ద పోలీస్ ఆఫీసర్ ఉదయం 3 గంటలకు వచ్చి పూజ చెయ్యమని అడిగితే సార్ "ప్రెసిడెంట్ అఫ్ ఇండియా వచ్చినా పూజ రోజూ జరిగే సమయానికే జరుగుతుంది" అని చెప్పారు .
2. నియమపాలన

శ్రీ సార్ నియమ పాలన, అందులో లోటు పాటులను స్వామిపై ఆధార పడి సరిదిద్దుకునే ఆచరణ చిత్రంగా ఉండేది.


అతిగా తినేది మానుటకు అన్నం నుండి లేవగానే ఇంక ఏమైనా తినాలి అనిపిస్తుంది అని గుర్తించి అన్నం తినగానే కొద్ది రోజులు పొగాకు నమిలి నోటిని neutralize చేసుకొనే వారు. కొద్ది రోజుల తరువాత దాని బదులు లవంగం తో neutralize చేసుకొనే వారు. అన్నం తినే ముందు తన పీటపై స్వామి చరిత్ర ఉంచమని అమ్మగారికి చెప్పి చదివి తినేవారు. ఇలా "విశేష ప్రయత్న శీలుడు", "అనుభవము అనెడు కౌపీనమును


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ధరించు" అన్న రీతి గురువును ఆశ్రయించడం ఎలానో మనం శ్రీసార్ ను చూచి నేర్చుకోగలము.

ఆ రోజుల్లో శ్రీ సార్ తెల్లవారు ఝాము 2 గం – ఉ 8 గం వరకు స్వామి సమాధి మందిరంలో ఉండేవారు. ఒక రోజు ఆకలి అనిపించి స్వామి ప్రసాదం పొంగలి కొంచెం (చిటికెడు) నోట్లో వేసుకున్నారు. దానిలో ఉప్పు, కారం, నూనె ఉండటంతో అది స్వామి ఆదేశించిన నియమానికి విరుద్ధం కావటంతో సార్ మనః పరిస్థితి బాగా డీలా పడి స్వామి సేవగా తను చేసే ఎన్నో కార్యాలు చేయలేక పోయారు. అన్ని పనులు రేపు, రేపు అని ఆలస్యం చేస్తూ దానికి కారణం నియమ ఉల్లంఘన అని గుర్తించి నిరాహారిగా, అనాథగా 24 గంటల పాటు స్వామి సన్నిధి ఎదురుగా ఎవ్వరితో మాట్లాడకుండా ప్రార్థనతో గడిపే శిక్ష విధించుకున్నారు. ఆ గడువు అనంతరం రెట్టించిన ఉత్సాహంతో పూర్వ మనఃస్థితితో స్వామి సేవలో నిమగ్నమవగలిగారు.


అలానే మరో సారి లేత బీన్సు కాయలు బాగున్నాయని ఎక్కువ తిని ఆయాసం వస్తే మాష్టారి సందేశంతో "చాపల్యాలు నశించనిదే వేయి జన్మలు ఎత్తిన ఇంతే" అని గుర్తించి 15 రోజుల పాటు 3 పూటలా లోటాడు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

బొంబాయి రవ్వ జావతో జీవించారు. మధ్యలో ఒకరోజు స్వామి సమాధికి హారతి ఇస్తూ నీరసం వల్ల పడిపోయారు. అట్టి పరిస్థితిలో కూడా తాము పెట్టుకున్న నియమం తప్పలేదు.

స్వామి పై ఎలాంటి విశ్వాసం, ఎట్టి అవగాహన ఇట్టి నియమపాలనను సాధ్యంచేసిందో ఈక్రింది శ్రీసార్ letter లలో, సార్ మాటల్లోనే చూడవచ్చు.

---

గొలగమూడి, 20-05-2005

Dear Sai !

శ్రీస్వామివారు ప్రేమించిన శిష్యులు - పోలిరెడ్డి, జాతకాల రామానాయుడు, రోశిరెడ్డి, వక్కెమ్మ, తులసమ్మ **వీళ్ళందరిని ఎందుకు ఎక్కువగా ప్రేమించారు? వారి యొక్క కఠోర నియమపాలన, రెండవది శ్రీస్వామివారి ఆజ్ఞను ఎంత కష్టమైనా ఆచరించడం.** నేను వారి ఆజ్ఞలను కఠోర నియమపాలనగా పాటించలేదని సామ దాన భేద దండోపాయాలు నాపైన ప్రయోగించారు. మొదట చిన్న తప్పయినా తప్పేనని చెప్పారు. ఆ తర్వాత స్వప్నాల ద్వారా బెదిరించారు. అప్పటికీ వినకుంటే విపరీతంగా ఆయాసం



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

పెట్టారు. అంతేగాక నా తప్పేమిటని అడిగితే నీకు కఠోరనియమపాలన లేదని చెప్పారు. ఆ తర్వాత మరలా చాపల్యములు నశించనదే వెయ్యి సంవత్సరాలు తపస్సు చేసినా ఉన్న చోటనే ఉంటావని చెప్పారు. అది వారి అనంత కరుణకు నిదర్శనం. **జిహ్వకు లొంగితే ఏ పని చేయాలనే బుద్ధి పుట్టదు. మనస్సు చేయమన్న పని మీద ఉండక అన్యచింతలకు లోనవుతుంది.**

---

అలాంటి అవగాహనతో కూడిన గుర్తింపు వల్లనే కాలు విరగటం వంటి ఎన్ని కష్టతరమైన అవాంతరాలు వచ్చినా, కఠోర నియమ పాలన వీడక చివరి శ్వాస వరకు స్వామి సన్నిధి, సేవలో స్వామికి ప్రీతి పాత్రులైన శిష్యునిగా గడుపుతూ, స్వామిని, తనను ఆశ్రయించిన ఎందరికో ఎలా ఆశ్రయమయ్యారో, మార్గదర్శకమయ్యారో మనం సార్ జీవితంలో చూచి గురుసేవ ఎలా చేయాలో నేర్చుకోవచ్చు.


ఒకప్పుడు బ్రహ్మం గారి మఠం కడుతూండగా ప్లాస్టరింగ్ చేయటానికి కట్టిన చవకల మీద నుండి శ్రీ సార్ క్రింద పడినప్పుడు చెయ్యి విరిగి బాగా వాచి పోయింది. అమ్మగారు నెల్లూరులో వాళ్ళ అమ్మాయి, అల్లుడికి చెప్తే వాళ్ళు అంబులెన్సు తీసుకొచ్చి నెల్లూరికి వెళదామని సార్ ని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

బాగా ఒత్తిడి చేసారు. సార్ చివరకి వారితో “నేను స్వామి చెప్పిన నియమం ప్రకారం గొలగమూడిలోనే ఉంటాను కానీ నెల్లూరు రాను. స్వామే చేయి విరగగొట్టాడు కాబట్టి ఆయనే చేయి ఇవ్వాలి. అయన నేను ఇలాగే ఉండాలనుకుంటే ఇలాగే వుంటాను తప్ప గొలగమూడి దాటి రాను” అని తేల్చి చెప్పారు. అలానే మొండిగా ఏ మందు వేసుకోకుండా వున్నారు. స్వామి కృప వలన చెయ్యి దానంతట అదే బాగైపోయింది.

2007 లో సార్ కి కుడి మోకాలు విరిగింది. చాలా చిత్రంగా గూడూరులో నివాసమున్న ఒక పుత్తూరు డాక్టర్ ని తీసుకొస్తే సార్ కి కట్టు కట్టి సార్ తో ‘నాకు పిల్లలు పుడితే శ్రీ వెంకయ్య స్వామి దగ్గరకి వస్తానని మ్రొక్కుకున్నాను, ఎన్నో సంవత్సరాలై పోయింది. ఇప్పటికి గానీ రాలేకపోయాను. మీకు నయం అయ్యే దాకా ఇక్కడికి వచ్చి వైద్యం చేస్తాను’ అని చెప్పి అలానే చేసాడు.

**సాధారణత్వం :**


గొలగమూడి వచ్చి మొదటి సారి శ్రీ సార్ ను దర్శించాలి అనుకుని శ్రీ సాయి మాస్టర్ నిలయం కు వచ్చిన భక్తులు శ్రీ సార్ నే “సుబ్బరామయ్య గారు ఎక్కడ ఉంటారు” అని అడిగే వారు. అంటే సార్ వేష భాషలు అంత


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

సాధారణంగా ఉండేవి. ఎవ్వరి (పాద) నమస్కారానికి అయినా సార్ ప్రతినమస్కారం (సాష్టంగం) చేసేవారు. స్వామి వద్ద మనం నమస్కారం స్వీకరిస్తే పుట్టగతులు ఉండవు అని అలా చేసేవారు.

గొలగమూడి లో సాయి మాస్టర్ నిలయం అంటే తెలియని వారు ఎందరో ఉండేవారు. (అప్పట్లో) ఉచిత నివాసం, చక్కటి సత్సంగం సాయి మాస్టర్ నిలయం లో మాత్రమే ఉన్నా ప్రత్యేక ప్రకటన - అది తెలియటమే ప్రధానంగా ఏమి చేయరు. **స్వామి పంపిన వారికి స్వామి సేవగా ఆవాసం కల్పించడం, ఎట్టి ప్రతిఫలం ఆశించకుండా "మీ భక్తుల దాసుని కరుణించుము శ్రీహరీ" అను భావముతో ఆదరించి సేవ చేయటమే ఉద్దేశ్యం - ధ్యేయంగా సాగేవారు**.

**సద్గురు సేవ :**


శ్రీ సార్ 1989-2006 సం|| వరకు శ్రీ స్వామి వారి సమాధికి రెండు పూటలా పూజ చేసేవారు. సార్ పూజ చాలా విలక్షణంగా ఉండేది. భగవాన్ శ్రీ రామకృష్ణుల పూజను తలపించేది. బాహ్య ప్రపంచాన్ని మరచి పూజలో స్తోత్రాలు వాటితో పాటు సార్ హృదయపూర్వక సంభాషణల ఆశు కవితగా ప్రార్థనలతో కూడి ఉండేది. సార్ కు పూజలో అప్పుడప్పుడు శరీర స్థితి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మరచి సమయం కూడా గుర్తు ఉండేది కాదు. పూజ టైం అయిపోతే ఇతర సేవకులు నైవేద్యానికి అని తెర వేసేసేవారు. వారి శబ్దానికి సార్ కు బాహ్య స్పృహ వచ్చి అప్పుడు పూజ ముగించి వచ్చేట్లు ఉండేది. ఇలా 15 సం|| పైగా సమాధి మందిరంలో సార్ వేతనం తీసుకోకుండా పూజారిగా పని చేసారు.

ఒకసారి శ్రీ దర్గాస్వామి స్వామి సమాధి దర్శనానికి వచ్చారని సార్ కి తెలిసి వెళ్లారు. సార్ వెళ్లే సరికే ఎవరో శ్రీ దర్గాస్వామిని సమాధి మందిరంలోకి తీసుకు వెళ్లారు. కానీ సార్ అంటే గిట్టని వాళ్ళు సార్ శ్రీ దర్గాస్వామిని ఎవరి పర్మిషన్ లేకుండా సమాధి మందిరంలోకి తీసుకు వెళ్ళారని అభియోగం మోపి, ఆ నెపంతో సార్ ను పూజ చేయవద్దన్నారు. సార్ అప్పటి నుండి పూజకు వెళ్లకున్నా ఒక్కసారి కూడా వెలితి అనుకోలేదు. అన్ని రూపాలలోని భగవంతుని సేవ మానలేదు. విశ్వ రూపుడైన ఆయనకు విధేయుడై శరణాగతితో జీవించడం అంటే ఇదేనేమో ! అప్పటి సార్ భావం సార్ మాటలలో శ్రీ సార్ వ్రాసిన ఈ క్రింది లెటర్ నుండే విందాము:

---

గొలగమూడి, 27-8-05

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


పూజ్య గురు బంధువులైన లక్ష్మక్క గారికి చి||సాయికి శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా కలుగవలెనని ప్రార్థిస్తూ పె.సు. వ్రాయడం. శ్రీ స్వామివారి అడుగుజాడలలో గానీ, శ్రీ మాస్టారి అడుగుజాడలలో కానీ, శ్రీ సాయీశుని మార్గములో గానీ మనం సంపూర్ణంగా నడవలేకపోయినా ఫరవాలేదు. నడిచేందుకు తీవ్ర ప్రయత్నమైనను చేయాలి. తీవ్ర ప్రయత్నం కూడా చేయలేకున్నామంటే ఆ మహనీయులు అంగీకరించరు. వారేమీ మనలను మితిమీరిన కష్టం చేయమనడం లేదు. మనస్సంతా వారి కర్పించమనడమూ లేదు. ప్రతినిత్యము కొంతకాలం వదలకుండా నామం చేయమనుచున్నారు. అన్నం బయట పెట్టేటప్పుడు మన కృతజ్ఞతా భావం ఎంత తీవ్రంగా హృదయ స్పందనతో ఉంటుందో చూచుకోమన్నారు. ఈ విషయంలో 2సం|| క్రిందటి నా భావనకు నేడు నా భావనకు చాలా భేదముంది. నేను శారీరక బలములో చాలా బలహీనుడనయ్యాను. కానీ నా భావనలో చాలా మార్పు వచ్చింది. మంచినీళ్ళు త్రాగుతుంటే "పంచ భూతాత్మ స్వరూపాయ నమః" అనే మాట రోజులో ఎన్నిమార్లు త్రాగితే అన్ని మార్లు గుర్తు రావడం ఎంత విచిత్రమో గదా!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

మందిరం వాళ్ళు పూజ చేయవద్దు అంటే ఇంతకు ముందు వాదనకు దిగేవాణ్ని. కానీ నేడు అంతయూ మన మేలునకే. శ్రీ స్వామి సర్వ సమర్థులు గనుక ఇది నా మంచికే అనే భావన చెదరకుండా ఉంది. ఇది నాకే విచిత్రంగా ఉంది. ఇది ప్రతి ఒక్కరికీ వర్తిస్తుంది. సప్త సముద్రాల అవతల ఉన్నా నిన్ను కాపాడుతానని సాయికి వారి గురువు చెప్పినా సాయికి కష్టాలు తప్పాయా. కుస్తీలో ఓడిపోయి ఊరి వెలుపల ఉన్నాడు. అందరూ తెచ్చుకునే నీటి తొట్టిలో తన డబ్బాను ముంచనివ్వలేదు. అంతటి మహానీయునే చంపాలని కర్ర ఎత్తాడు. వెలుగులోకి రాని ఇంకెన్ని బాధలు పడ్డాడో. (మాష్టారు గారికి) ఆ పూటకు బియ్యం లేవు. ఇంటి బాడుగ కట్టగలడా. భార్య వైద్యానికెట్లా? వచ్చే అతిధులనేమి చేయాలి. కులభ్రష్టుడని వెలివేయడం, తన సొమ్ము తిన్నవారే తనపై దుమ్మెత్తి పోయడం. వారికే తప్పనివి మనకు తప్పవు గదా? అంతయూ మన మంచికే.

---


సద్గురు సేవ లో భాగంగా "సాయి మాస్టర్ సేవాట్రస్ట్" ద్వారా పుస్తక ప్రచురణ, భక్తులకు సాయి మాస్టర్ నిలయంలో వసతి మాత్రమే కాక భక్తులకు ఉపయోగకరమైన మరెన్నో భవన నిర్మాణాలు చేపట్టారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

1. పాడుపడిన బ్రహ్మం గారి మఠం ఆలయంగా మార్చి పునర్నిర్మాణం చేసి పూజా వసతి కల్పించారు.
2. గొలగమూడిలో నివాసం ఉండదలచుకున్న వారికి అతి తక్కువ rent తో నివాస యోగ్యం అయ్యేలా బ్రహ్మంగారి మఠం ఎదురుగా ఒక భవన నిర్మాణం చేసారు. ఈ అద్దె డబ్బులతో బ్రహ్మం గారి మఠం నెలసరి అవసరాలు తీరిపోతాయి అని నిర్మించారు. ఒక దెబ్బతో రెండు పిట్టలు అన్నట్లు, ఈ భవన నిర్మాణంతో ఎందరి జీవితాలు మారుస్తున్నారో సార్ కే ఎరుక.
3. వృద్ధాశ్రమం, ధ్యానమందిరములు నిర్మాణము చేసి శ్రీ స్వామి ఆశ్రమానికి ధారాదత్తం చేసారు.
4. సాయి మాస్టర్ నిలయం -2, శ్రీ సాయి మాస్టర్ విద్యాలయం మొ|| నిర్మాణాలన్నీ చేపట్టారు.


సాయి మాస్టర్ నిలయంలో స్వామి కృప వల్ల నయం చేసుకోవాలని అలవిగాని వ్యాధులతో, ఇబ్బందులతో వచ్చే ఎందరికో కొన్ని నెలల పైగా ఆశ్రయము, చక్కటి మార్గ దర్శకము ఇవ్వటమే కాకా వారి అవసరాన్ని


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

అనుసరించి (వారిలో గురువును దర్శిస్తూ) సేవ కూడా చేసేవారు. మచ్చుకు కొన్ని.

మిలటరీ లో రిటైర్ అయిన ఒక పెద్ద ఆఫీసర్ స్వామిని ఆశ్రయించ వస్తే గొలగమూడిలో స్వామిసన్నిధి విశేషం తెలిపి అక్కడే ఉండే ప్రేరణ ఇచ్చారు. కష్టాలకు ఓర్వలేక గొలగమూడిలో సరైన ఇల్లు దొరకక ఆయన వెళ్ళిపోబోతే సాయి మాస్టర్ నిలయంలో ఆశ్రయం ఇచ్చి చివరి వరకు స్వామి సన్నిధిలోనే ఉండేలా, స్వామికృపకు పూర్ణంగా పాత్రులై ధ్యానం చేసుకుంటూ అనాయాసంగా మరణించి సద్గతి పొందేలా సహకరించారు.

సాయి లక్ష్మి అని ఒక ఆమె శరీరమంతా పుండ్లు వచ్చి, మచ్చలు వచ్చి ఎక్కడా నయం కాక స్వామి సన్నిధికి వచ్చి సాయి మాస్టర్ నిలయంలో ఆశ్రయం అడిగితే ఆమెకు స్వామిపై ఆధార పడే మార్గం చెప్పి నయం అయ్యేలా చేసారు. కానీ ఆమె ఆస్తి పంపకాలని సార్ మాట వినక, స్వామి ఆదేశం కాకనే, ఇంటికి వెళితే మరల రోగం రాక మునుపే హెచ్చరించారు. పరిస్థితుల ప్రభావంచే మరల రోగగ్రస్తురాలైతే స్వామిపై ఆధార పడే అవకాశం కల్పించటం మాత్రమే కాక విశ్వాసంతో ఉన్న కారణంగా ఆమెకు సేవలు కూడా చేసారు, చేయించారు.

అలానే వారి స్నేహితుడైన రాజ గోపాల్ మాస్టారికి గొలగమూడిలో ఇల్లు దగ్గర ఉండి కట్టించారు. ఆయనకు పక్షవాతం వస్తే రోజూ వారింటికి వెళ్లి స్వామి లీలలు చెప్పి, నామం వ్రాయించేవారు. దానితో ఆయనకు పక్షవాతం తగ్గింది. సత్సంగం కూడా ప్రసాదించారు.

ఒక పక్షవాతం వచ్చిన పిల్లాడి కుటుంబానికి ఆశ్రయము ఇచ్చి స్వామి కృప వల్ల నయం అయ్యే మార్గం సూచించారు.


శ్రీ సార్ ను, స్వామిని ఆశ్రయించిన (ఆశ్రయించ యత్నించే) వారి సంపూర్ణ భాద్యత శ్రీసార్ స్వీకరించటం ప్రతి అడుగడుగునా కనపడేది. ఉదాహరణకు సాయి చేత 1) PhD చేయించటం 2) lecturer ఉద్యోగం 3) గొలగమూడిలో ఇంకొన్నాళ్ళు ఉండటం అని చీట్లు వేసి స్వామి వారి సందేశం అడిగినప్పుడు PhD చేయటం అని వస్తే సాయికి ఆరోగ్యం బాగుండకున్నా స్వామి మాట పాటించాలని శ్రీ సార్ ఎంతో ఆరాటంతో సాయిని ఇంటర్వ్యూ లకు పంపించడమే కాక మద్రాసులో PhD వచ్చిందా అని STD ఫోన్ చేసి మరీ అడిగి చివరకు చేరేవరకు శ్రద్ధ వహించడం. తరువాత ఎంతటి అవాంతరాలు వచ్చినా, అనారోగ్యం ఉన్నా PhD చక్కగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

కంప్లీట్ చేయించి - ఆరోగ్యము ప్రసాదించి సార్-స్వామి పై విశ్వాసము దృఢ పరచి, జీవనంలో స్థిరపరచారు.

**త్యాగము:**

❖ అన్ని త్యాగములకన్న శారీరక, మానసిక సుఖ త్యాగము, మానావమానముల త్యాగము, అహంకార త్యాగము చేయగల వైరాగ్యము కలిగి ఉండటం అత్యుత్తమ త్యాగముగా చెప్పబడుతుంది. మనలాంటి గృహస్తులకు ఈ కాలములో సామాన్య అవసరాలలో: LED/LCD కలర్ టీవీ, డబల్ కాట్ బెడ్, AC, సోఫా సెట్, ఫ్రిజ్, వాషింగ్ మెషిన్ తప్పనిసరి అయిపోయాయి (వాటిని కొనుక్కొనుటకు తగ్గ ఆర్ధిక స్థితి లేకుంటే తప్ప). శ్రీ సార్ చివరి రోజుల (bedridden అయ్యే) వరకు శ్రీ సార్ ఇంట్లో ఇవేవి లేవు. ఆర్ధికంగా ఏ లోటు లేకున్నా, అవి సమకూర్చుకొనే తాపత్రయము ఆ ఇంట్లో ఎవ్వరికి లేదు!!

❖ త్యాగమునకు ఇంకొక గీటురాయి “చేతో గచ్ఛతి పీనతాం“ అన్న వివరణలో “నా”, “నా” అని ధనము కాని, తన - తన వాళ్ళ కోరికలను సమకూర్చటం చేయుటలో కాని, తన అధికారము, సంపద వృద్ధి చేయటంలో కానీ చేతస్సు పెద్దది అవుతుంది, అని శ్రీ సార్ స్పీచ్లో



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

వస్తుంది. చేతస్సును కుదించుకొనుట - త్యాగముగా వార్తాలాపములోని వివరణలో తెలియబడుతుంది.


ఉదాహరణకు సాయి కి Ph.D. అయిన తరువాత ఇక్కడ (గొలగమూడి) లో స్వామి ఉంచు కుంటారు అని మాట ఇచ్చారు. అది సరళము చేసే మార్గములో తమ ఇంటి ప్రక్క ఒక గదిలో ఉంటున్న సాయి కోసం, ఆ గది వెనుక ఉన్న తమ పూజ గదిని కలుపుతూ దాని వెనుక మరొక గదిని నిర్మించి ఒక కుటుంబం ఉండటానికి కొన్ని లక్షలు ఖర్చు చేసి నివాస యోగ్యం చేశారు. మనకు ఎన్నో సంవత్సరాల అనుబంధం ఉన్నవాటిని వదులుకోవడం ఇష్టం ఉండదు. కానీ సార్ కు సాయి గొలగమూడిలో ఉండటం అనేది ప్రధానం కానీ ఎన్నో సంవత్సరాలు ప్రతిరోజూ పూజ, ధ్యానం చేసుకునే గదిని దారాదత్తం చేయటం అంటే వారి వైరాగ్యం ఎలాంటిదో తెలుస్తుంది. కొసమెరుపు ఏమిటంటే ఇదంతా జరుగుతూ ఉంటే సార్ ధర్మపత్ని (అమ్మగారు) ఒక్క మాట కూడా అనలేదు. పైగా ఏనాడూ అద్దె డబ్బులు తీసుకోవాలి అనేది సార్, అమ్మగార్ల మనస్సులో రాలేదు. తన నివాసాన్ని సైతం కుదించి త్యాగము చేయటం - శ్రీ రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యులలో ఒకరైన నాగ మహాశయులను తలపింపగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అట్టి త్యాగము గుర్తించి - నరనరలా జీర్ణము చేసుకొనుటకు అట్టి సద్గురు కృప మనపై వర్షించు రీతి నడిపించమని ప్రార్థిద్దాము.

**ఆనందము - తృప్తి**

శ్రీ సార్ జీవన పర్యంతము ఎన్ని కష్టములు, అవమానములు, ఇతరుల అపోహలు, అనారోగ్యములు ఎదురైనా దైన్యము - నిస్సహాయ స్థితి కానరాదు. “ఒంటి దూలపు ఇంటిని ఆధారముగా జీవనము” సహజ సిద్ధము చేసుకొన్న గురు భక్తుని వైభవము, స్థితి శ్రీ సార్ లో చూడగలము.

శ్రీ సార్ అనేక సందర్భాలలో స్వామి సన్నిధిలో వారు ఎంతటి అవధులు లేని ఆనందముతో జీవిస్తున్నారో తెలియబరచే వారు. గొలగమూడిలో ఉంచి స్వామి తనకు అవధులు లేని ఆనందము అనుగ్రహించారు అని, నియమపాలన సూచించి - చేయించి తనకు ఎంతటి మేలు చేసారో చెప్పేవారు. అంతేగాక పని చేయటంలో 20 -30 సం|| పిల్లలము రోజులో కొన్ని గంటలు పని చేస్తే ఎంతో పని చేసాం అనుకుంటూ ఉంటారు. అలాంటిది సార్ ఇంచుమించు రోజు అంతా 60 సం||ల వయస్సులో కూడా ఆక్టివ్ గా చేస్తూ, చేయించేవారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

**నిరంతరం శ్రీ సార్ అనుభవించే స్థితి తృప్తి - ఆనందం కొన్ని ప్రత్యేక సందర్భాలలో వ్యక్తము అయ్యేది.**

శ్రీ సార్ ఒకసారి తన్మయత్వంలో అలా సూర్యుని వైపు చూస్తూ ఉన్నారు. సాయి వెనకాల నుంచుని శ్రీ సార్ చూపుకు వేచి ఉన్నాడు. కొద్దిసేపు తరువాత వెనక్కి తిరిగి సాయిని చూసిన శ్రీ సార్ " హలో !!" అని ఆ సంతోషమునుండే లౌకిక - వ్యక్త స్థితికి వస్తూ పలకరించడమే సాయికి ఎంతో పరవశాన్ని కల్గించింది.

ఒకప్పుడు సాయికి సరిగా నిద్ర పట్టేది కాదు. సాయి శ్రీ సార్ తో సార్ మీకు పడుకోగానే ఎలా నిద్ర పట్టేస్తుంది? నాకు పడుకొన్న ఎంతో సేపటికి కానీ నిద్ర పట్టటం లేదు అంటే **"పడుకొని కళ్ళు మూసుకుంటే (ఎట్టి ఆలోచనలు లేక) స్వామి రూపే కనపడుతుందని, అలా వారిని చూస్తూ నిద్రలోకి జారుకోవటమే"** అని చెప్పారు.


గొలగమూడి - సాయి మాస్టార్ నిలయంలో శని, ఆది వారాలు చెక్కెర వద్దకు చేరే చీమలలా శ్రీ సార్ వద్దకు చేరే పిల్లలతో తిరునాళ్ళ సందడి అయితే ఆదివారము రాత్రి అందరు వారి వారి ఉద్యోగమూ, చదువుకొనే ప్రదేశాలకు వెళ్లి పోవటంతో పలకరింపే లేని ఏకాంతం గా ఉండేది! శ్రీసార్ అంకిత గురుసేవ లో ఉన్న సుఖాన్ని అనుభవిస్తూ, వారి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

హృదయగత ఆనందాన్ని అనుభవించటంలో ఆ ఏకాంతంలో తృప్తిగా ఎన్నో సంవత్సరాలు గడిపారు. పూర్ణానందము నకు అర్హులై, నిత్యసత్యులై అందరికి ఇప్పటికి పంచుతున్నారు.

## భక్తుల అనుభవాలు

ఒకరోజు సార్ తో ప్రసాదు “సార్! నేను ఆఫీస్ కాంటీన్ లో అవసరం లేకపోయినా కూడా మాట్లాడుతూ ఉంటాను అని చెప్పాడు. సార్ ముక్కు మీద వేలు వేసుకొని **“అలా చేస్తే ఎంత ఎనర్జీ నష్టమవుతుందో ఎప్పుడైనా ఆలోచించావా”** అని ఒక మాట అన్నారు. అంతే తర్వాత నుంచి ప్రసాద్ కాంటీన్ కు వెళ్లి ఇష్టం వచ్చినట్టు మాట్లాడటం, అనవసరంగా మాట్లాడటం అనే అలవాట్లు పోయాయి.

## సార్ సత్సంగం (భక్తుల డైరీ)

12-October -2005


- విశ్వమంతా సాయి రూపమనే భావన ఇంకల్కేట్ (inculcate) అవ్వాలి. కుక్కకు పెట్టినా, బిచ్చగాళ్లకు పెట్టినా ఆ రూపంలో ఉన్న పరమాత్మకే నివేదిస్తున్నామనే భావన ప్రధానంగా ఉండాలి.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

13-October -2005 రాత్రి 8:40PM

- సద్గురువు చేతిలోకి వచ్చిన తర్వాత ఆయనే మమకార బంధాలను తొలగిస్తూ, కొత్తవి తగులుకోకుండా రక్షిస్తారు.

14-October-2005


- **సాధనను ప్రొలోంగ్ చేస్తే లేట్ అవుతుంది అదే ఫాస్ట్ గా చేస్తే త్వరగా అయిపోతుంది.**
- దుఃఖ దోష దర్శనము చేస్తే అప్పుడు లక్ష్యం మీద శ్రద్ధ, ప్రీతి ఏర్పడతాయి.
- అనన్యాశ్చింతయంతోమాం : అన్య చింతలు లేకుండా ఈ కాలంలో ఉండగలమా? అంటే భరద్వాజ మాస్టర్ “ఉండొచ్చు” అని బల్లగుద్ది చెప్పారు. మనం ఎవరితో మాట్లాడుతున్నా సాయిబాబా అనే స్పృహతో చేస్తే సరి !
- కష్టమైనా ఇష్టంగా చేయాలి.
- ఏడుస్తూ చేసేది అదే పని, సంతోషంగా చేసేది అదే పని! అందువలన ఏడుపు ఎందుకు? సంతోషంగా చేస్తే పోలా!


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

- సాయి త్వరగా Ph.D. అయ్యేటట్లు చూడండి సార్ అంటే అప్పుడు సార్ చెప్పినది "ఇష్టాయిష్టాలను త్యజించడమే సాధన". ముందర వీటిని త్యజించాలి. భయం అనేది ఇష్టం వలన వస్తుంది.
- అనుభవం వచ్చేదాకా (స్వామిని) అడగవచ్చు. అనుభవం వచ్చిన తర్వాత అడగకూడదు.
- లంఖణం పరమౌషధం.

## సార్ సత్సంగం

To dos for getting Trupti and Shanti

సార్: మనస్సు పోతుంటుంది ఇక్కడ మాత్రం చేస్తుంటాము. రూపాయి రావలసిన చోట పైసా వస్తూంటుంది. పైసా వస్తే పర్వాల. శిక్షలు వేస్తే! ఇంకేమౌతుంది?

వేణు గారు: మైనస్ అయిపోద్ది!

సార్: మన అకౌంట్ అంతా మైనస్ లు చేరిపోయి ఉంటాయి.

వేణు గారు: మైనస్ ఆలోచనలు వస్తే మైనస్ లు అయిపోతాయి.

సార్: అంతే !



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ప్లస్ ఆలోచనలు లేకుండానే. బుద్ధితో అందుకనే వెంకయ్య స్వామికి చెప్పుకున్నా ఎన్నో మార్లు! భరద్వాజ మాస్టారు చెప్పిన అదొక్కటి మాత్రం ఫాలో అయినా! **ఎప్పుడైనా భగవంతుడు ఇచ్చిన దాన్ని నువ్వుగా పోగొట్టుకోవద్దు. ఆయనే తీసేయాలి దాన్ని.**

వేణు గారు: ఎట్టా సార్ ఎగ్జాంపుల్


సార్ : ఎట్టా అంటే ఇప్పుడు వెంకయ్య స్వామి దగ్గర ఉండలా. వెంకయ్య స్వామి దగ్గర నేను సేవ చేస్తూ ఉంటే నాకేమో వద్దు ఇక్కడ అని. ఏమయ్యా వద్దు అంటే అక్కడ ఉండేదంతా అధర్మపరులు. మనమొక్కరము ధర్మ మార్గంలో ఉంటే వీడు పుడింగిరా అంటుళ్లు! తన్న పోయినాడు అంట ఒక ఆయన. ఆమైన వచ్చి అటు పోయినారు అంట. ఇంకొక ఆయన ఎవడో ఎమ్మెల్యే వచ్చినాడు అంట వాడికి నేను కర్పూర హారతి ఇవ్వలేదంట నన్ను తందామనుకున్నాడు అంట. బయటికి రాని వాడి సంగతి చెప్తానన్నాడు అంట. ఈయన అడ్డం పడ్డాడంట. ఆహా ఆహా ఆహా సుబ్బరామయ్యను కొట్టబాకు అని. వాడే పోయినాడు ముందు. అలాంటి వాళ్ల ముందర ఎందుకు లేనిపోని తలకాయ నొప్పి కదా! అట్లాంటి తలకాయ నొప్పి లేకుండా నన్ను తొలగించు స్వామి అని దండం పెడుతుండేది. అది


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

అంచలంచెలుగా తొలగించేసాడు ఆయనే! దానికి నేనేమీ పడల! వాళ్లు చెప్పేదంతా తప్పుడు సాక్ష్యాలు అని నాకు తెలుసు.  తప్పుడు సాక్ష్యాలు అయినా మీరు విన్నారా? ప్రమాణం చేస్తారా? అని నేను అడగలేదు. సరే నేనే దర్గా స్వామిని లోపలికి తీసుకుపోయింది నేనే అయితే ఇప్పుడు ఏమి? నువ్వు పూజ చేయొద్దు అని అన్నారు.

నేను దండం అని అన్నాను, బయటికి వచ్చేసాను. అట్లా మనం చేసే దానికి ముందు సేవ చేస్తూ మనసుని కంట్రోల్లో పెట్టుకోవాలి. అప్పుడు ఈ సేవ యొక్క ప్రభావం వల్ల మనసు కంట్రోల్ అవుతుంది. దాన్ని ఆయనే చేస్తాడు. దాన్ని ఊరికే మనము మైనస్లు చేస్తూ ఉత్తరం పోతూ పడమర పోతున్నామని చెప్తూ!

వేణు గారు: మేము చేసిన అదే కదా సార్!

సార్: అలా చేస్తే ఎట్లా చెప్పు?   (నవ్వులు)

వేణు గారు: అన్ని మైనస్లే వస్తున్నాయి సార్. ప్లస్ లేవు సార్ ఇబ్బందిగా ఉంది సార్ అందువలన


సార్: ఏమి ఇబ్బంది ఒక ఎగ్జాంపుల్ చెప్పు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

వేణు గారు: మనసు నిలబడదు సార్! హారతికి కూర్చుంటానా నోరు చదువుతూ ఉంటుంది, అక్కడికి పోయి ఉంటుంది సార్. మనం ఎక్కడో తేలుతూ ఉంటాము.

సార్: అంతేనా! అంతే కదా నువ్వేమీ అబద్ధాలు చెప్పట్లేదు కదా! ఆఫీసులో అబద్ధాలు చెపితే ఇబ్బంది. కానీ హారతి చదువుతూ ఉంటే అది పోయింది, అంటే పోతే పోతుంది దానమ్మ నాయాలది. మాకు అంతా పోకుండా ఉందా ఏంటి, నిలబడి ఉందా ఏంటి? నేను చెప్పింది అది కాదు. వెంకయ్య స్వామి దగ్గర మైనస్ పాయింట్స్ రావటం అంటే. **ఎవరిని నిందించబాక అన్నాడు. ఎవరినీ దూషించబాక, తిట్టబాక అన్నాడు.** మేము అక్కడ సమాధి దగ్గరే ఉండి తిడుతూ ఉంటే, సమాధికి అభిషేకం చేసేటప్పుడు కూడా ఇతరులను తిడుతూ ఉంటే అది ఘోరం కదా! తిట్టకుండా ఉందామా అంటే నేను ఊ కొట్టట్లేదు, ఊ కొట్టకుండా ఉంటే అది తప్పు. రేపు మందిరంలోకి రానీయడేమోనని ఒక ఆశ. ఎందుకు అట్లాంటి ఆశ? ఏయ్ నువ్వు చేసేది తప్పు మంచిది కాదు, గమ్మునుండు పెద్దమనిషి అంటే సరిపోలా! ఒకరోజు తెగిపోదా నాకు.

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్     ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్రె సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి

## మహాత్ముల వాక్యాలు

1. మనం అజ్ఞాన కర్మల కారణంగా ఇలా పరిమితులుగా ఇలాంటి పరిస్థితులలో జన్మించాము. కర్మానుసారం ప్రతి సంఘటన జరిగి తీరవలసిందే కనుక పరిస్థితుల గూర్చి చింత, ఆందోళనాదులు పడటం వ్యర్థమని గుర్తించాలి. **ఇట్టి కర్మఫలంలో ఉత్తమమైన మార్పు సద్గురుని అనన్యంగా చింతన చేయడం ద్వారానే, మనం కోరకనే జరుగుతుందని గుర్తించాలి.**
2. కాకతాళీయంగా జన్మచేత మాత్రమే బంధువులని, అంతకు మించిన బంధము వ్యర్థమే కాక అనర్థమని గుర్తించాలి. వారి కష్టాలు వారి కర్మ ఫలితాలని, దానికి ప్రతిగా వారే సాయిని సేవించాలని తెలిసికొని, ఆయనకంటే మనం కరుణామయులం కాదని గుర్తించి వారి సమస్యల గురించి వ్యర్థంగా ఆ చింతలలో మునగక, సలహా మాత్ర మిచ్చి ఒకసారి సాయితో వారికి మంచి చేయమని చెప్పి విడిచివేయాలి.

**ధ్యానయోగ సర్వస్వము అనే గ్రంథంలో వివేక పాఠం లోని అంశాలు ఇవి.**

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దగ్గాస్వామి



## సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు